# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

నీళ్ళల్లో ఆట్లాడుకుని చిలక ముక్కు దీపం పైకి లేసింది. నడుము ఊపుకుంటా గుళ్ళోకి వచ్చింది. దాని వెలుతురు గూడా ఊపుకుంటా మెట్లెక్కింది.

మిన్నూమన్నూ ఏకమయ్యేట్టు వాన కురస్తానే వుండాది.

"ఆకాశం తూట్లు పడినట్టు ఏం వాన కురస్తా వుండాది తల్లీ!'' అనింది పొరుగింటి దీపం.

"చెరువులు నిండే వాన! దొరువులు నిండే వాన! మనసులు నిండే వాన! మరులుగొలిపే వాన! మట్టిపూలలో దాగి పలవరించే వాన!'' అని అభినయిస్తూ కవిత్వం చెప్పింది నగిరింటి దీపం.

"కవిత్వం వద్దుగాని మాంచి కత చెప్పు'' అనింది పెద్దింటి దీపం.

"ఏం కత చెప్పేది?''

"మీ ఇంట్లో జరిగిన కత చెప్పు? అదే కొండమనాయుడి కత'' అనింది పెద్దింటి దీపం.


"కొండమనాయుడి కత ఒగరాత్తిరి చెప్పే కత గాదు. కతగా చెప్పాలంటే మూడు పగుళ్ళు, మూడు రాత్తురులు పడుతుంది. ఇదే కతని బుర్రకతగా చెప్తే తొమ్మిది పగళ్ళు, తొమ్మిది రాత్తురులు పడుతుంది. గానుగ చింత నగిరికాడ వుండే దాసరోళ్ళ వెంకటసుబ్బయ్య తంబుర్ర వాయిస్తా, గంగులక్క గుమ్మెత వాయిస్తా, అడుగులో అడుగేస్తా ఎలుగెత్తి కత చెప్తే దిక్కులు దొనిపలికేవి. ఏడేడు లోకాలు ఊయలూగేవి. సరే... మీరు అడిగినారు కాబట్టి మూడు నుడుగుల్లో కత చెప్తాను'' అని కండ్లల్లో కోడిపుంజు పౌరుషం ఉప్పొంగగా,


ఎగరేసిన జెండా గాలికి రెపరెపలాడినట్టు తలాడిస్తా కతనెత్తుకునింది నగిరింటి దీపం.

* * *

## కొండమనాయుడి కత

ఇది ఇప్పుడు జరిగిన కత గాదు. ఈపొద్దో రేపో ఈ దేశాన్ని వొదిలి





## ఇషా తొలి సినిమా

గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో లెస్బియన్‌గా నటించి సంచలనం సృష్టించిన ఇషా కొప్పికర్ తన తొలి రోజుల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. మొదటి సినిమా 'ఏక్ థా దిల్, ఏక్ థీ ధడ్‌కన్' ఈ రోజుకీ రిలీజ్ కాలేదు. 'ఫిజా' లో వేసిన వేషానికి గుర్తింపు రాలేదు. చివరికి రామ్‌గోపాల్ వర్మ తన 'కంపెనీ'లో ఇచ్చిన ఐటం సాంగ్‌తో ఇషాను జనం గుర్తించారు. మొదటి సినిమా కష్టాల్లో పడేసరికి ఈషా తమిళ సినిమాల్లో నటించింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు రాలేదు. గర్ల్‌ఫ్రెండ్ సినిమా గురించి అడిగితే ''సందేశాలు ఇవ్వడానికి ఎవరూ సినిమాలు తీయరు. డబ్బుల కోసమే తీస్తారు'' అంటోంది.

తెల్లదొరలు నీళ్ళకి అవతలనుండే వాళ్ళ రాజ్జానికి పోతారనంగా జరిగిన కత.

ఆపొద్దు ఉగాది పండగ.

కనవోరిపేట అనంతపురమ్మ దేవలం కాడ పంచాంగం పెట్టినారు. చుట్టుపక్కల పల్లెల్లోని జనమంతా దేవలం ముందు కిటకిటలాడతా వుండారు.

వాటారిన పొద్దు నిప్పులు చెరగతా వుండాది.

బయారెడ్డి, ఆయన తమ్ముడు జయన్న కుర్చీల్లో కుర్చోని ఇంగా కొండమనాయుడు రానందుకు లోలోపల కుళ్ళుకొంటా వుండారు. వాళ్ళ కండల్లో వాటారిన పొద్దు గుచ్చుకుంటా వుండాది.

దేవలం అరుగుమింద అయివోరు కొత్త పంచాంగాన్ని చేత్తో పట్టుకుని ఇసురుకుంటా వుండాడు. జనం చెమటలు కక్కుకుంటా కొండమనాయుడి రాకకోసం ఎంతో ఓపిగ్గా ఎదురుచూస్తా వుండారు.

ఇంతలో,

పదిమంది మనుషులు వెంటరాగా ఏటిగెడ్డెక్కి సింహం మాదిరి నడుచుకుంటా వచ్చినాడు కొండమనాయుడు. కుర్చోనుండే అయివోరు లేచి నిలబడినాడు. జనం ఈలలేసి పైగుడ్డలెగరేసినారు. బొగ్గులు తినే కరణం లేసి కుర్చీ వేసినాడు.

కొండమనాయుడు వచ్చేసరికి కుర్చీల్లో కుర్చోనుండే బయారెడ్డి, జయన్న పైకి లేసినట్టు లేసి సర్దుకున్నేరు.

కాలిమింద కాలేసి కుర్చుంటా బయారెడ్డిని, జయన్నని చూసినాడు.

''ఏం బయారెడ్డి బాగుండావా? జయన్నా నీ లండన్ చదువు ఎట్లుండాది?'' అని పలకరించినాడు కొండమనాయుడు.

''ఏం లేటయిందే'' అన్నేడు బయారెడ్డి.

''మీకు మాదిరి నాకు తీరికెక్కడిది బయారెడ్డి. ఇసిపెట్టాకులు ఆడతా లేసొచ్చుంటారు అన్నదమ్ములు. పొద్దున్నుంచి ఎకరా మడికోసి, మోపులు కట్టి, బండి మింద కుప్పేసి వస్తావుండాను'' అన్నేడు కొండమనాయుడు.

''వరికోతలా! వట్టి కోతలా? దొరలకు ఏం పని వుంటుందబ్బా! తొండాకులు పట్టుకునే పని తప్పా. ఎక్కడ్నో తొండాకులు పట్టుకుంటా వుండివుంటావు'' అన్నేడు ఎగతాళిచేస్తా బయారెడ్డి.

ఆ మాటకి రెడ్డి మనుషులు గొల్లుమని నవ్వినారు.

కొండమనాయుడికి తల కొట్టేసినట్టయింది.

ఇంతలో అయివోరు పంచాంగం మొదలెట్టినాడు.

ఆ సమచ్చరం బాగా వానలు పడతాయనీ, పంటలు పండుతాయనీ, కరువు కాటకాలు వుండవనీ చెప్పినాడు.

మాపటేల కోడిపందెం మొదలైంది.

ఆ పక్కన బయారెడ్డి కోడికి కత్తి కట్టినారు. ఈపక్క కొండమనాయుడి కోడికి కత్తి కట్టినారు. అది బెడసపుంజు. ఇది నెమలిపుంజు.

రెండు పుంజుల్ని నేలమింద వొదిలినారు. జుట్టుని విదిలించినాయి.

'కొక్‌కొక్ కొక్ కొక్'మని కొక్కిరిస్తా పరిగెత్తుకుంటా పొయ్యి గాలిలో పైకిలేచినాయి. తొలిదెబ్బ బయారెడ్డి బెడసపుంజు కొట్టింది.

బయారెడ్డి, జయన్న సంతోషంతో కుర్చీల్లోనుంచి అంతెత్తు పైకి లేసినారు. రెడ్డి మనుషులు ఈలలేసినారు, పైగుడ్డలెగరేసినారు.

కొండమనాయుడు కుర్చీలోనుంచి పైకిలేసి పుంజుని చేతుల్లోకి తీసుకోని నీళ్ల తాపించినాడు. కొంచెం తెపరాయించుకునింది.

వదులైన కత్తిని బిర్రుగా కట్టినాడు. రెక్కల్నిదీడినాడు.

బెడస దొంగదెబ్బ కొట్టింది. గాలిలోకి ఎగిరినప్పుడు భలే నేకుగా కొట్టాలి దెబ్బ. అట్లాగాకుండా ముందుగా బెడస వాలిపొయ్యి, వాలుతున్న నెమలి పుంజుని దెబ్బకొట్టింది.

''బయారెడ్డీ... నీ కోడి దొంగదెబ్బ కొట్టింది. దానికే కుర్చీలోనుంచి ఎగిరెగిరిపడతా వుండావే!'' అన్నేడు కొండమనాయుడు.

''ఏదెబ్బ కొడితే ఏమి? తొలిదెబ్బ మాదేగదా!'' అన్నేడు పకపకా నవ్వతా జయన్న.

''తెల్లదొరలతో పుట్‌బాల్ ఆడినట్టు గాదు. కోడి పందెంలో గెలవడమంటే! నీ బెడసని నా నెమలి పుట్బాచెండు ఆడుతుంది చూడు'' అన్నేడు మీసం మెలేసి కొండమనాయుడు.

మల్లా కోళ్ళని వదిలినారు. రెపరెపమని పైకి లేచి కొంచేపు తన్నులాడుకొన్నేయి. ఈసారిగూడా బయారెడ్డి పుంజుదే పైచెయ్యి అయింది.

కోడిని తీసుకోని నీళ్ళు తాపించినాడు. గెస పోస్తా వుండాది పుంజు. దెబ్బ తగిలినచోట నెత్తురు కారతా వుండాది. తడిగుడ్డ కట్టుకట్టినాడు కొండమ నాయుడు.

మల్లా కోళ్ళని వదిలినారు.

రెక్కల్ని రెపరెపలాడించి కొక్కిరిస్తా ఆ పక్క నుంచి పరిగెత్తుకుంటా వస్తా వుండాది బెడస పుంజు. రెండు అడుగులు ముందుకేసి దాన్ని చూసి నిలబడింది నెమలిపుంజు.

అది చూసి రెడ్డి మనుషులు ఎగరతా ఊలలేసి పైగుడ్డలెగరేసినారు.

ఎందుకంటే? కోడికి కత్తికట్టి వదిలితే రోషంగా ముందుకు పరిగెత్తాలేకాని నిలబడగూడదు. నిలబడిందా అది వెన్ను చూపిస్తుందని అర్థం.

వెళ్ళిపోదామని గబుక్కున కుర్చీలోనుంచి పైకి లేచినాడు కొండమనాయుడు.

అంతే,

నిలబడిన కోడి జుట్టుని విదిలించింది. రెక్కల్ని రెపరెపలాడించి కొక్కిరిస్తా ముందుకి పరిగెత్తింది.

రెండు పుంజులు గాల్లోకి పైకిలేచినాయి. లేచినట్టే లేసి బలంగా బెడసపుంజు గుండెల్లో తన్నింది నెమలిపుంజు. బొచ్చాడి గాల్లోకి పైకి లేసింది.

దబీమని పుంజులు రెండూ కిందపడిపోయి

రెండు పుంజులు గాల్లోకి పైకిలేచినాయి. లేచినట్టే లేసి బలంగా బెడసపుంజు గుండెల్లో తన్నింది నెమలిపుంజు. బొచ్చాడి గాల్లోకి పైకి లేసింది. దబీమని పుంజులు రెండూ కిందపడిపోయి నాయి. గుండెల్లో దింపిన కత్తిని లాగేసరికి గుండెకాయ, దొమ్మలు బయటపడినాయి. నిగిడి సచ్చింది బెడస పుంజు. ఇంగా కొక్కిరిస్తానే వుండాది నెమలిపుంజు.

నాయి.

గుండెల్లో దింపిన కత్తిని లాగేసరికి గుండెకాయ, దొమ్మలు బయటపడినాయి. నిగిడి సచ్చింది బెడసపుంజు. ఇంగా కొక్కిరిస్తానే వుండాది నెమలిపుంజు.

పుంజుని చేతుల్లోకి తీసుకుని మీసం మెలేసినాడు కొండమనాయుడు.

నాయుడి మనుషులు సంతోషం పట్టలేక ఊలలేస్తా పైగుడ్డలు ఎగరేసినారు.

బయారెడ్డి ముఖంలో నెత్తురు నల్లగా గడ్డకట్టింది. వూహించని దెబ్బకి కళ్ళు తిరిగినంత పనయింది. అక్కడ్నుంచి సరసరా యలబారిపోయినారు అన్నదమ్ములు. పాలోమని రెడ్డి మనుషులు గూడా వెంటపడినారు.

* * *

దెబ్బకి దెబ్బ తీయాలనుకున్నారు బయారెడ్డి, జయన్న.

''చచ్చింది కోడిపుంజుగాదు. మన పరువు, మర్యాద. రేపు పదిమందిలోకి తలెత్తుకోని ఎట్లా పొయ్యేది?'' అని కుంగిపోయినాడు బయారెడ్డి.

''మనమేమి గాజులు తొడుక్కోని లేము. వాళ్లు కొట్టింది మన కోడిపుంజునే. మనం వాళ్ళ కుంభస్తలాన్నే కొడదాం'' అన్నేడు జయన్న.

''వొద్దొద్దు ఖూనీలొద్దు'' అన్నేడు బయారెడ్డి.

ఇంతకుముందు పూలరతంలో వచ్చిన పార్వతీ పరమేశ్వరుల కతలో అన్నోన్నెమైన ఆలూమొగుళ్ళ గురించి చెప్పుకున్నాం గదా! ఎనకా ముందూ ఒక రోజు చచ్చిపోతారు. గుంతలో వాళ్ళని పక్కపక్కనే పడుకోబెట్టి పూడ్చిపెడతారు.

గుర్తుండాదిగదా! ఆ మొగుడు పెళ్ళాలకి పుట్టిన బిడ్డే కొండలరాయుడు.

ఆ కొండలరాయుడు ఏం చేసినాడంటే, రెడ్డివారి పల్లెల్లోని ఒగ రెడ్లామెతో సావాసం చేసినాడు. ఆమెకోసం వచ్చిపోతావుండే విషయం బయారెడ్డికి తెలిసింది.

''తొండాకులు పట్టుకునే దొరలు మన పల్లికే వచ్చి, మన రెడ్లామెతోనే సావాసం చేస్తాడా? ఆ


# పళ్ళూడిన రోజే కృత్రిమ దంతాలు అమర్చవచ్చు!



**ఆధునిక దంత వైద్యం**

**డా॥ పి.వి. పార్థసారథి,**
M.D.S., F.A.A.C.D. (USA)
కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

ఎవరికైన పళ్ళూడి పోవడం లేదా పీకాల్సి రావడం ఓ దురదృష్టకర సంఘటన. ఇక ఊడినవి ముందు పళ్ళైతే వారి బాధ చెప్పనక్కరలేదు. 'పళ్ళు పీకిన ఎన్ని రోజులకు కడతారో? అవి మన ముఖానికి సూటవుతాయో లేదో?' ఇలాంటి ఎన్నో అనుమానాలు వీరిని పీడిస్తాయి. దానికి తోడు పన్ను పీకిన నెల రోజుల తర్వాత గాని కృత్రిమ దంతాలు అమర్చకూడదని చాలా మంది వాదించడం వల్ల దంత వైద్యుడ్ని కలవడానికి భయపడు తున్నారు.

ఊహించండి! ముందు పళ్ళు తీయాల్సి వస్తే బయట తిరగడం సాధ్యమేనా? అలాగే కొందరికి నోట్లోని అన్ని పళ్ళు పీకాల్సి వస్తుంది. వీరికి కొన్ని నెలల తర్వాత పళ్ళు కడతామంటే అప్పటి దాకా ఆహారం ఎట్లా తినాలి? ఆరోగ్యం పాడైపోదూ?



ఊడిన పళ్ళతో చికిత్సకు ముందు




కృత్రిమ దంతాలు అమర్చిన తరువాత

ఇటువంటి వారి కోసం ఆధునిక దంత వైద్యంలో ఎన్నో విన్నూత్న చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. ప్రమాదవశాత్తు పళ్ళూడితే లేదా తప్పనిసరై పళ్ళు పీకాల్సివస్తే అదే రోజు కృత్రిమ దంతాలను అమర్చుకునే వీలుంది. ఇందుకోసం మనం చేయాల్సిందంతా దంత వైద్యున్ని కొన్ని గంటల ముందుగా కలిసి సమస్యను తెలియజేయడమే. వైద్యుడు పెట్ట బోయే పళ్ళ కోసం ముందుగా కొలతలు తీసుకుని కృత్రిమ దంతాలను తయారు చేసుకుంటాడు. అనుకున్న విధంగా పళ్లు పీకిన కొన్ని గంటలలోనే బిగిస్తాడు.

ఇలా చేసుకోవడం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ఎవరైన సరే పన్ను పీకించుకున్నామని, నోట్లో పెట్టుడు పళ్లున్నా యని ఎదుటి వారికి తెలియ కూడదనే కోరుకుంటారు. వెంటనే బిగించడం వల్ల ఇది సాధ్యమే. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారికి అదే రోజు పళ్లను బిగించడం వల్ల ఎంతో సౌకర్యంగా ఉంటుంది. పళ్ళు తీసిన తర్వాత కొంత మంది కొచ్చే ఉచ్చారణా లోపాలను నివా రించవచ్చు. పళ్ళు పీకక ముందే కొలతలను, పంటి రంగును, ఆకా రాన్ని తెలును కుంటారు కనుక కృత్రిమ దంతాలన్నీ కూడా పక్క పళ్ళతో కలిసిపొయ్యేలా మరింత అందంగా తయారు చేసుకునే అవకాశముంది. హాస్పిటల్ కి ఎలాగైతే నవ్వుతూ పోయామో అదే చిరునవ్వుతో బయటకు రావచ్చు.

**పార్థ ఉచిత దంత వైద్యశాల & రీసర్చి సెంటర్**

600/44/77, పెద్దకాపు లే ఔట్, శ్రీనివాసం కాటేజీస్ ఎదురుగా, తిరుపతి. ఫోన్: 0877-2250555, 2250105



## షారూక్ నిజాయితీ

పరమ చెత్త, బూతు సినిమాలు, కమర్షియల్ సినిమాలు కళకు కొంచెం కూడా అర్థం చెప్పని సినిమాలే ఈ ఇండస్ట్రీని బతికిస్తున్నాయి. ఇదే వాస్తవం ' అని నిజాయితీగా ఒప్పుకుంటున్నాడు షారూక్ ఖాన్. మామూలు మధ్య తరగతి కుటుంబంలో పుట్టి బాలీవుడ్‌ని ఏలుతున్న ఈ ఖాన్ నటించిన సినిమాల్లో అత్యధిక భాగం 50 కోట్లకు పైగా వసూలు చేసినవే. దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే సినిమా 130 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డులు బద్దలు కొట్టింది. ఇన్ని హిట్స్‌సాధించినా షారూక్ లోని నటుడికి తృప్తి కలగడంలేదు. ''నేను నటించిన రొటీన్ ప్రేమకథలకే ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతూ వుంటే నవ్వొస్తుంది' అంటాడు. ఇప్పుడు నటిస్తున్న 'స్వదేశ్' సినిమాలోని పాత్ర చాలా డిఫరెంట్‌గా వుంటుందని అంటున్నాడు. అయితే దీనికి షారుక్ ఒప్పుకోవడంలేదు. ప్రేక్షకుల అంచనాలకు భిన్నంగా తను నటిస్తే అవి వారం రోజులకు మించి ఆడవని అంటున్నాడు.

కొండమనాయుడ్ని ' దెబ్బ కొట్టాలంటే ఇదే మంచి అదను. మన కోడిపుంజు తలకి బదులుగా ఆ కొండలరాయుడి తలని ఏసెయ్యండి'' అన్నేడు బయారెడ్డి.

ఆరోజునుంచి రెడ్డి మనుషులు కొండలరాయుడికోసం కాపుకాసినారు. ఈ విషయం తెలిసి జాగర్తపడినాడు కొండలరాయుడు. రెడ్లామెతో సావాసం తెగతెంపులు చేసుకున్నేడు.

ఒకరోజు ఏదో పనిమీద అర్జెంటుగా పీలేరుకు పోవాల్సి వచ్చింది. వొంటిగా సాయిబులపల్లెకాడ సుండుపల్లె బస్సు ఎక్కినాడు కొండలరాయుడు. అప్పుడు ఆర్టీసి బస్సులు లేవు. ప్రవేటు బస్సులే.

తలపలపేట దాటుకుని మల్లెల అడవిలోకి పొయింది బస్సు. బస్సులో కుర్చోనుండే రెడ్డి మనుషులు పైకిలేచినారు. డ్రైవర్ బస్సు ఆపినాడు. అంతకుముందే డ్రైవర్‌కీ, కండెక్టర్‌కీ డబ్బిచ్చి ఒప్పందం కుదుర్చుకున్నేరు రెడ్డి మనుషులు.

ఏదో జరుగుతోందని అనుమానం వచ్చేలోపే ఇద్దరు మనుషులు గోతాం పట్టని కొండలరాయుడి మొగంమింద వేసి ఊపిరాడనీయకుండా చేసినారు. మిగిలిన ఇద్దరు చెయ్యిపట్టుకోని కిందికి గుంజినారు.

కొండలరాయుడు ఒక చేత్తో బస్సుకుండే ఇనుప కమ్మిని పట్టుకున్నేడు. వాళ్ళు ఎంత బలంగా గుంజినా వదలటం లేదు. ఇనుప కమ్మీ వొంపులు తిరిగిపాయింది.

ఇట్లా కాదని చెప్పి ఒకడు బాకు తీసుకోని దొక్కలో పొడిచినాడు.

''అమ్మాని'' అరిసి కమ్మిని వొదిలేసినాడు కొండలరాయుడు.

కిందికి దిగ గుంజి,

'పాలో పాలోమని' కిలారిస్తా వేటకొడవళ్ళతో ఎక్కడపడితే అక్కడ కతుకులు కతుకులుగా నరికేసినారు.

నెత్తురు మడుగులో తన్నుకోని తన్నుకోని సచ్చినాడు కొండలరాయుడు.

ఆపాట్నే ఆ బస్సులోనే రెడ్డి మనుషులు ఊరు విడిచి పారిపొయినారు.

కొండమనాయుడికి ఈ విషయం తెలిసింది. కుడిచేతిని ఎవరో నరికేసినట్టనిపించింది. పోస్టు మార్టం చేసి పోలీసులు కేసు ఫైల్ చేసినారు.

కొండమనాయుడి మనుషులు రాత్తిరికి రాత్తిరే రెడ్ల గడ్డివాముల్ని తగలబెట్టినారు. చెరకు తోటల్ని నరికేసినారు.

కొండమనాయుడికి ఈ విషయం ముందుగా తెలీదు.

''కోడిపుంజు పొరుషానికి పొయ్యి నేను కొండలరాయుడ్ని చంపుకొన్నేను. మీరు గడ్డివాముల్ని తగలబెట్టి అగ్గిలో ఆజ్జెం పోసినారు. రేపు మల్లా వాళ్ళు మన ఆస్తులమింద, మనవాళ్ళ మింద దాడి చేస్తారు. ఇట్లా ఒకర్ని ఒకరు చంపుకుంటా ఊరిని వల్లకాడు చెయ్యడం నాకిష్టంలేదు. ఈ గొడవలు ఇంతటితో మరిచిపొయ్యి రాజీ కుదుర్చుకుందాం'' అన్నేడు కొండమనాయుడు.

ఒగరోజు పొద్దున్నే డిఎస్పి పోలీసు బలగంతో చిత్తూరు నుంచి వచ్చి ఇరువర్గాలకి రాజీ కుదిర్చిపొయినాడు.

అప్పట్నుంచి ఊళ్ళో ఏ గొడవలూ లేవు.

కొట్లాటలపై కాకుండా సేద్దింమింద మనసు పెట్టినాడు కొండమనాయుడు. మేడిపట్టి కొండ్రేసేవాడు. పార పట్టి అండదీసేవాడు. మోకుమింద ఎగిరికుర్చోని కపిల తోలేవాడు.

జీతగాళ్లతోపాటు జీతగాడిగా కలిసిపొయ్యి వాళ్ళు అలిసిపోయేలా కష్టం చేసేవాడు.

వేట కొడవలి పట్టిన చేత్తో మేడిపట్టినాడు. బాంబులు విసిరిన చేతుల్తో ఆడవాళ్ళతో కలిసి పాటలు పాడతా నాట్లు వేసినాడు. బీదాసాదతో కలిసిపొయ్యి, వాళ్ళ కష్టాల్లో పాలుపంచుకుని, వాళ్ళ గుండెల్లో కొలువైనాడు కొండమనాయుడు.

అది కుళ్ళుగా వున్నింది బయారెడ్డికి, జయన్నకి.

* * *

ఒగరోజు రాత్తిరి నిద్దరపట్టకుండా వుంటే అరుగుమింద కుర్చోని బీడీ ముట్టించినాడు. వెన్నెల పిండారబోసినట్టుండాది. గొడ్ల కొట్టాంలో పడుకోనుండే జీతగాడికి మెలుకువ వచ్చింది. లేచి కొండమనాయుడి దెగ్గిరికి వచ్చినాడు.

వాడు ఆ గొడ్లకొట్టాంలోనే పుట్టినాడు. పెరిగినాడు. కొండమనాయుడి గుట్టుమట్లన్నీ తెలిసినవాడు.

''ఏమిరా... నిద్దరపట్టటం లేదా?'' అని అడిగినాడు కొండమనాయుడు.

''ఈమద్దెన సరిగా నిద్దరపట్టడంలేదబ్బా'' అన్నేడు జీతగాడు.

''ఎందుకురా?''

''కుందేలుకి ఉరులేసినాను. ప్రతిరాత్తిరి తప్పించుకుంటానే వుండాది. ఈ రాత్తిరన్నా ఉరుల్లో పడుతుందేమో చూడాలి. నోరు తిమ్మిరెక్కినట్టుండాది. బీడీ వుంటే ఇస్తావా దేవరా!'' అని అడిగినాడు.

''దానికేం భాగ్యం బీడీనే గదా!'' అని చెప్పి చెయ్యెత్తి పక్కజేబీలో బీడీని తడమతా వున్నేడు కొండమనాయుడు.

అదే అదునుగా చూసి,

బాకు తీసుకోని దొక్కలో నాలుగుపోట్లు పొడిచినాడు జీతగాడు.

''అరే... నమ్మినందుకు ఉప్పుతిన్నె చేత్తోనే పొడిస్తివి గదారా!'' అని అట్నే పక్కకి వొరిగిపొయినాడు కొండమనాయుడు.

అని కత చెప్పింది నగిరింటి దీపం.

★